# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 111 | పేజీలు: 4 | వెల: 4/- | శుక్రవారం 15, నవంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి




భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో వారి చిత్రపటానికి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పించిన మధు యాష్కీ గౌడ్, రోహిన్ రెడ్డి.






## 21ఏళ్లకు ఎమ్మెల్యేగా పోటీ..!

**21ఏళ్లకు ఎమ్మెల్యేగా పోటీ చేసే హక్కు కోసం అసెంబ్లీలో తీర్మానం**

- ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్ళండి
- త్వరలోనే యూనివర్సిటీల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ
- విద్యార్థులారా.. మీరే ఈ తెలంగాణకు పునాదులు
- కుక్క పిల్ల చనిపోతే డాక్టర్‌ను జైల్లో వేసిన పరిస్థితి ఆనాటి ముఖ్యమంత్రిది
- బాలల దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్ 14(నమస్తే ఉదయం):

తెలంగాణ ప్రభుత్వం మొదటి ఏడాది ఉత్సవాలను ఇక్కడ బాలల దినోత్సవంతో ప్రారంభించుకోవడం సంతోషం. ఎడ్యుకేషన్ రెవల్యూషన్ తీసుకొచ్చి అందరికి విద్యను అందుబాటులోకి తెచ్చిన ఘనత జవహర్ లాల్ నెహ్రూ ది. ఉచిత నిర్బంధ విద్య ద్వారా పేదలకు విద్యను అందించేందుకు సోనియాగాంధీ, మన్మోహన్ సింగ్ ఎంతో కృషి చేశారు. తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్‌లో 7శాతం పైగా విద్యా శాఖకు కేటాయించింది.

20వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాం. 35 వేల మంది ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేశాం. డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టి విద్యకు ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని నిరూపించాం.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయం తీసుకున్నాం. పాఠశాలల్లో అటెండర్స్, స్వీపర్స్, పారిశుద్ధ్య నిర్వణకు ప్రతీ ఏటా రూ.150 కోట్లు కేటాయించాం. గతంలో వీసీలను నియమించకపోవడంతో

మిగతా..2లో



## ప్రజాపాలన-విజయోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**- సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,నవంబర్ 14(నమస్తే ఉదయం):

ప్రజాపాలన-విజయోత్సవాలపై అధికారులతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలపై చేపట్టే

మిగతా..2లో

## రైతులపై పోలీసుల థర్డ్ డిగ్రీ.. చిత్ర హింసలు

- రైతుల ఆవేదనకు రాజకీయ రంగు పులిమి భూములు గుంజుకునే కుట్ర చేస్తున్నారు
- ఈ ప్రభుత్వం దుర్మార్గాలపై పోరాటానికి ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు, అన్ని పార్టీలు కలిసి రావాలి
- పోలీసుల అమానుష దాడిని కేటీఆర్‌ను కలిసి వివరించిన లగచర్ల గిరిజన రైతుల బాధిత కుటుంబాల మహిళలు
- బాధిత మహిళలను చూస్తుంటే ఎవరో చెబితే దాడులు చేసే వారిలా కనిపిస్తున్నారా అంటూ ప్రశ్నించిన కేటీఆర్
- న్యాయ సాయం అందిస్తామని...రైతుల తరపున పోరాటం చేస్తామని కేటీఆర్ హామీ

హైదరాబాద్,నవంబర్ 14(నమస్తే ఉదయం):

లగచర్లలో జరిగిన సంఘటనకు రాజకీయ రంగు పులిమి పేదల భూములు గుంజుకునే కుట్రను రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. తమ భూములు కోల్పోతామని ఆవేదనతో రైతులు నిరసన తెలిపితే వాళ్లపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి అమానుషంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు.

పోలీసులు అరెస్ట్ చేసిన రైతుల కుటుంబాలకు చెందిన గిరిజన మహిళలు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి తమ గోడు చెప్పుకున్నారు. తమ ఇంట్లో మగవారిపై ఎంత కర్కషంగా వ్యవహరించారో చెబుతూ కంటతడి పెట్టారు. దాడితో సంబంధం లేకపోయినా కూడా తన భర్తను విపరీతంగా కొట్టి తీసుకెళ్లారని జ్యోతి అనే గర్భిణీ మహిళ పోలీసుల దాడిని కేటీఆర్‌కు వివరిస్తూ కంటతడి పెట్టారు. తమ భూములు తీసుకుంటామని దాదాపు పది నెలలుగా ఇబ్బంది పెడుతున్నారని...తమకు ఆ భూములే ఆధారమన్నారు. తమవారిని తీవ్రంగా కొట్టటంతో వాళ్లు నడవలేని పరిస్థితిలో ఉన్నారంటూ అవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో భూములు తీసుకుంటామని మమ్మల్ని బెదిరిస్తున్నారని మా ఆధారంపోతే ఎలా బతకాలని వారు ఆందోళన వ్యక్తం చేశారు.(బీఆర్ఎస్ వాళ్లే ఈ దాడికి

మిగతా..2లో

## ప్రజా తిరుగుబాటు నుంచి తప్పించుకోలేరు

- బడా ఫార్మా కంపెనీల మీద, నీ అల్లుడి మీద ప్రేమ ఉంది తప్ప రైతులు, గిరిజనుల మీద లేదు
- కొడంగల్ ప్రజల మీద నీ ప్రేమ ఇంతేనా రేవంత్ రెడ్డి?
- ఇందిరమ్మ పాలన అంటే ఇదేనా?
- నువ్వు చేసే అక్రమాలకు చిడతలు వాయిస్తూ చెక్క భజన చేయాలా?
- మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితో ములాఖత్ అనంతరం చర్లపల్లి జైల్‌వద్ద మాజీమంత్రి హరీశ్ రావు

హైదరాబాద్,నవంబర్ 14(నమస్తే ఉదయం):

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన మీద, సోకాల్డ్ ప్రజాపాలన మీద ప్రజల తిరుగుబాటు ప్రారంభం అయ్యింది.మా భూములు మాకు కావాలని ఆ ప్రాంత ప్రజలు కొన్ని నెలలుగా పోరాటం చేస్తున్నారు. ఎమ్మెల్యేగా ఉన్న



రేవంత్ రెడ్డి ఎందుకు పిలిచి మాట్లాడటం లేదు? గూండాలతో, పోలీసులతో బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఓటు వేసి గెలిపిస్తే బాగు పడతాం అని ఆశపడ్డ రైతుల నోట్లో మట్టికొట్టారు.

లగచర్ల గ్రామ ప్రజల మీద కర్కశంగా వ్యవహరిస్తున్నావు. కట్టుబట్టలతో ఊళ్లు వదిలి పారిపోయేలా చేసినవు. ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యత నిర్వర్తించే ప్రయత్నం నరేందర్ రెడ్డి చేసిండు. కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి అబద్దాలు చెబుతున్నరు. పోలీసులు ఒకే ఒక్క సారి ఫోన్ వచ్చిందని చెబుతున్నరు. ప్రజా తిరుగుబాటు నుంచి తప్పించుకోలేరు. రాష్ట్రంలో ఎవరు తిరుగుబాటు చేసినా బీఆర్ఎస్ కుట్ర అంటున్నడు. అశోక్ నగర్‌లో విద్యార్థులు తిరగబడితే బీఆర్ఎస్ కుట్ర అంటరు. రైతులు రోడ్ల మీదకు వస్తే బీఆర్ఎస్ కుట్ర అంటరు. పోలీసులు రోడ్లెక్కి ధర్నాలు చేస్తే బీఆర్ఎస్ కుట్ర అంటరు. గురుకుల విద్యార్థులు నిరసన చేస్తే బీఆర్ఎస్ కుట్ర అంటరు. చివరకు సొంత నియోజకవర్గంలో భూముల కోసం గిరిజనులు పోరాడితే దీని వెనుక బీఆర్ఎస్ కుట్ర ఉందంటరు. ఏ వర్గాలైతే పోరాటం చేస్తున్నయో వారికి అండదండగా ఉండటం ప్రతిపక్షం బాధ్యత.దమీరు అణిచివేస్తున్న విద్యార్థులు, పోలీసులు, రైతులు, గిరిజనులకు మద్దతు ఇవ్వడం మా బాధ్యత. వారి హక్కుల కోసం పోరాటం చేయడం మా బాధ్యత.

మిగతా..2లో

## కార్పొరేట్ల పెట్టుబడులలో రేవంత్‌కు భారీ కమీషన్లు

- రేవంత్ రెడ్డి కార్పొరేట్ల నమ్మినబంటు
- రేవంత్ రెడ్డిది బుల్డోజర్ పాలన
- మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ లేఖ

హైదరాబాద్,నవంబర్ 14(నమస్తే ఉదయం):

రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో మావోయిస్టులు, తొలిసారి ఆయన సర్కారుపై నిప్పులు చెరిగారు. ఆయన కార్పొరేట్ల పెట్టుబడుల్లో వాటాలు, కమిషన్ కోసం పనిచేస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు.

మిగతా..2లో





## రేవంత్ రెడ్డిది మిడిమిడి జ్ఞానం

- కేటీఆర్, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు మాకు అవసరం లేదు
- ఆఫ్ షోర్ మైనింగ్ పైనా ప్రత్యేక దృష్టి
- అర్జెంటీనాలో పలు బ్లాక్ లను వేలంలో దక్కించుకున్నాం
- ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫేర్ - 2024లో కేంద్ర గనుల శాఖ పెవిలియన్, కోలిండియా పెవిలియన్ ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్ 14(నమస్తే ఉదయం):

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మిడిమిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారు. గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోవా లన్నా లీగల్ ఒపీనియన్ తీసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో కొంత జాప్యం జరగడం సహజం అంతమాత్రానికే తొందరపాటుగా వ్యాఖ్యలు చేయడం సరికాదు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే చెప్పడం అవివేకం. అవినీతి ఎక్కడ జరిగినా, ఏ పార్టీ చేసినా నిష్పక్ష పాతంగా విచారణ జరపాలన్నది మా డిమాండ్.


మిగతా..2లో

## ప్రభుత్వాన్ని కూల్చడంపైనే బీఆర్ఎస్ దృష్టి

- నెహ్రూ నిర్ణయాలతోనే ప్రపంచ స్థాయికి భారతదేశం
- సంక్షేమ పథకాలు పెంచేందుకే సమగ్ర కుటుంబ సర్వే
- ప్రభుత్వాన్ని కూల్చడంపైనే బీఆర్ఎస్ దృష్టి
- ప్రజలకు మంచి చేయడమే ప్రభుత్వ వైఫల్యమా?
- నెహ్రూ జయంతి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్,నవంబర్ 14(నమస్తే ఉదయం):

తొలి ప్రధాని నెహ్రూ నిర్ణయాలతోనే భారతదేశ ప్రపంచ స్థాయిలో నిలిచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఆయన గాంధీ భవన్లో చాచా నెహ్రూ జయంతి వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా మీడియాతో



మాట్లాడారు. నెహ్రూ గురించి తెలియని కుహనా మేధావులు కొందరు అక్కడక్కడ తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

భారతదేశ చరిత్ర, స్వాతంత్ర సంగ్రామం గురించి తెలుసుకుంటే నెహ్రూ గారి పాత్ర ఏంటో అర్థం అవుతుంది అన్నారు. ఉన్నత కుటుంబంలో పుట్టిన నెహ్రూ దశాబ్ద కాలం పైబడి ఈ దేశం కోసం జైల్లో మగ్గిన మహానుభావుడని కీర్తించారు. నెహ్రూ ఈ దేశపు తొలి ప్రధాని కావడం మన అందరి అదృష్టం అన్నారు. ఈ దేశంలో అనేక సైన్స్ అండ్ టెక్నాలజీ సెంటర్లు పెద్ద ఎత్తున

మిగతా..2లో

## గ్రూప్-4 ఫలితాలు విడుదల

హైదరాబాద్,నవంబర్14(నమస్తే ఉదయం):

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-4 ఫలితాలను వెల్లడించింది. 8,084 మందితో కూడిన ప్రొవిజినల్ జాబితాను విడుదల చేసింది. 2022 డిసెంబర్ 1న ఇచ్చిన నోటిఫికేషన్‌లో భాగంగా 8,180 పోస్టులకు గాను 9,51,321 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు కమిషన్ పేర్కొంది. పలు దఫాల్లో ధ్రువపత్రాల పరిశీలన అనంతరం ఈరోజు ఫలితాలు వెల్లడించింది. పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించింది.

## మీ భవిష్యత్తునే రాష్ట్ర భవిష్యత్తుగా చూస్తాం

- నెహ్రూ ఆలోచనలను ముందుకు తీసుకుపోతున్న ప్రజా ప్రభుత్వం
- పదేళ్లు పాలన చేసిన బిఆర్ఎస్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచలేదు
- పాఠశాల ప్రారంభం రోజునే పుస్తకాలు, యూనిఫార్మ్స్ ఇచ్చిన ఘనత ప్రజా ప్రభుత్వానిదే
- ఎల్బీ స్టేడియంలో జరిగిన బాలల దినోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్,నవంబర్14(నమస్తే ఉదయం):

మీ భవిష్యత్తు ..రాష్ట్ర భవిష్యత్తుగా ప్రజా ప్రభుత్వం చూస్తుంది. ఎన్ని ఒడిదుడుకులు



అయినా ఎదుర్కొంటాం.. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన బాలల దినోత్సవ వేడుకల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి డిప్యూటీ

మిగతా..2లో

## రైతులపై పోలీసుల థర్డ్ డిగ్రీ.. చిత్ర హింసలు

(మొదటి పేజీ తరువాయి)

కుట్ర చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలపై ఈ సంద ర్భంగా కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ గిరిజన మహిళలను చూస్తుంటే ఎవరో చెబితే దాడి చేసే వారిలా కనిపిస్తు న్నారా అంటూ ప్రశ్నించారు. ఫార్మా విలేజ్ వస్తే ఏం ప్రయోజనం కూడా వారికి చెప్పే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేయలేదని కేటీఆర్ అన్నారు.

జానెడు భూమి కోసం పోరాటం చేస్తున్న రైతుల పై ఇంత పాశవికంగా దాడి చేయటమేమిటని కేటీఆర్ ప్రశ్నించారు. గిరిజన రైతుల కుటుంబాలకు అండగా



ఉంటామని భరోసా ఇచ్చారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారి కుటుంబ సభ్యులను విడిపించే వరకు పూర్తిగా బీఆర్ఎస్ పార్టీ తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు. గర్భిణీ మహిళ జ్యోతికి వైద్య సాయం అందిస్తామన్నారు. లగచర్ల లో రైతులపై పోలీసులు అమానుష దాడిని జాతీయ మానవహక్కుల కమిషన్, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమాటో గా స్వీకరించి విచారణ జరపాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలను ఎదుర్కొనేందుకు ప్రజాసంఘాలు, గిరిజన, దళిత సంఘాలు, మహిళా సంఘాలు ముందుకు రావాలన్నారు. అన్ని పార్టీలు కలిసి ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరముందని చెప్పారు. లగచర్ల ఘటనను స్థానిక ఎంపీగా ఉన్న డీకే అరుణ కూడా కేంద్రం దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

## కార్పొరేట్ల పెట్టుబడులలో రేవంత్‌కు భారీ కమీషన్లు

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ బుల్డోజర్ పాలన సాగిస్తున్నారని, దానిని ఎదుర్కొనేందుకే రైతులు మిలిటెంట్ ఉద్యమం ప్రారంభించారని వెల్లడించారు. మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరిట విడుదలయిన ఈ లేఖ సంచలనం సృష్టిస్తోంది.

తెలంగాణలో రేవంత్ రెడ్డి బుల్డోజర్ పాలన కొనసాగిస్తు న్నారని మావోయిస్టులు మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తోందని, కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మాత్రం దూకుడుగా పనిచేస్తోందని మావోయిస్టు పార్టీ విమర్శించింది. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరు పట్ల మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. ఈ మేరకు మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరిట లేఖ విడుదలైంది. తెలంగాణలో జరుగు తున్న విధ్వంసం, అప్రజాస్వామిక పాలన కేవలం ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల, బాధ్యతారాహిత్య వల్లనో జరుగుతున్నది కాదని, ఉద్దేశపూర్వకంగా, కార్పొ రేట్ల లాభాల కోసం జరుగుతున్న ప్రయత్నమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్పొరేట్ల నమ్మినబంటునని నిరూపించుకోవడానికి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నాడని విమర్శించారు. కార్పొరేట్ల పెట్టుబడులలో వాటా, భారీ మొత్తంలో కమీషన్లు పొందుతున్నాడని ఆరోపించారు. ప్రజలు అనాగరిక బుల్డోజర్ దాడులను వ్యతిరేకించాలని, దామగుండంలో రాడార్ స్టేషన్ ను, లగచర్లలో ఫార్మాసిటీని వ్యతిరేకించాలని,ఈ క్రమంలో వీరోచిత మిలిటెంట్ ఉద్యమాలు చేపట్టాలని తమ లేఖలో పిలుపునిచ్చారు.

మావోయిస్టు పార్టీ తన లేఖలో హైడ్రా, మూసీ సుందరీకరణ అంశా లను, ఇటీవల కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో జరిగిన కూడా ప్రస్తావించింది. లగచర్లలో ఫార్మాసిటీని నిర్మించి, ప్రకృతి వనరులతో పాటు రైతుల పంట భూములను కొల్లగొట్టడానికి పథకం పన్నారని ఆరోపించారు. భూములు కోల్పోతున్న రైతులు జీవన్మరణ పోరాటంలో భాగంగా మిలిటెంట్ ఉద్యమం చేపట్టారని వెల్లడించారు.

## ప్రజాపాలన-విజయోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలను సీఎంకు అధికారులు వివరించారు. ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం సూచించారు. కాగా, ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా వరంగల్, కరీంనగర్, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఏర్పాటు చేసే బహిరంగసభల్లో సీఎం పాల్గొంటారు. మహిళల సాధికారత, రైతుల సంక్షేమం, యూత్ ఎంపవర్ మెంట్‌కు సంబంధించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టనుంది. ఈ నెల 19న వరంగల్ వేదికగా 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారు. డిసెంబర్ 7,8,9 తేదీల్లో హైదరాబాద్ ట్యాంక్ బండ్, సెక్రెటేరియట్, నెక్లెస్ రోడ్ పరిసరాల్లో విజయోత్సవ వేడు కలు నిర్వహించాలని నిర్ణయించారు.

ప్రజాపాలన విజయోత్సవాల నేపథ్యంలో నియోజక వర్గాల వారీగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. డిసెంబర్ 9న సెక్రెటరియట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణను సీఎం చేస్తారు.

తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రాష్ట్రవ్యాప్తంగా మహిళలను ఆహ్వానిం చాలని, శాఖలవారీగా, విభాగాల వారీగా ప్రభుత్వం తొలి ఏడాదిలో సాధించిన విజయాలను, చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అధికారు లకు సీఎం సూచించారు. ఈ సమావేశంలో ఉపముఖ్య మంత్రి భట్టివిక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, మధు యాష్కీ గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని కూల్చడంపైనే బీఆర్ఎస్ దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

నెలకొల్పుడంతోనే ఈ దేశం అభివృద్ధి జరుగుతుంది అన్నారు. చంద్రమండలం, మార్స్ పైకి రకరకాల సాటిలైట్స్ పంపి సమాచార వ్యవస్థలో పోటీకి కారణం నాటి నెహ్రూ నిర్ణయాలే అని అన్నారు.

విద్యావిధానం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాలు ప్రభుత్వ రంగంలోనే ఉండాలన్న ఆయన నిర్ణయం, ఆలోచనల ఫలితంగానే మన దేశం నేడు బతుకుతుంది అన్నారు. సైంటిఫిక్ అవగాహన లేని మూఢవిశ్వాసాలతో బతికే మోడీ వంటి వారు మొదట ప్రధానిగా ఉంటే ఈ దేశం మూఢవిశ్వాసాలతో ఎక్కడో వెనుకబడి ఉండేది అన్నారు. నెహ్రూ వేసిన పునాదుల ఫలాలు నేడు మనమందరం అనుభ విస్తున్నాం అన్నారు. కేటీఆర్ గురించి మాట్లాడాలంటే చాలా మాట్లాడవచ్చు. ప్రభుత్వ వైఫల్యం ఏంటో కేటీఆర్ చెప్పాలి అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వ డమే ప్రభుత్వ వైఫల్యమా? ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెట్టడం ప్రభుత్వ వైఫల్యమా? రైతు రుణమాఫీ చేయడం ప్రభుత్వ వైఫల్యమా?

ప్రజలకు మంచి చేయడం ప్రభుత్వ వైఫల్యమా? అని ప్రశ్నించారు. మీరు అధికారం కోల్పోయి నప్పు డల్లా అమాయక ప్రజలను రెచ్చగొడుతున్నారు. ఫార్మా క్లస్టర్స్ విస్తరించే పనిని వ్యతిరేకించడం బుద్ధి తక్కువ పని అన్నారు. మేం కక్షపూరిత రాజకీ యాలకు వ్యతిరేకం అన్నారు. బీఆర్ఎస్ప్రతిపక్షంగా తన పాత్ర పోషించిందా? ఉన్న ప్రభుత్వాన్ని కూల్చ డంపైనే బీఆర్ఎస్ దృష్టి పెట్టింది అన్నారు. స్కీములు పెరగాడానికే సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్నాం, కుల గణన చేస్తామని మాట ఇచ్చాం, ఇచ్చిన మాటను ఆచరించి చూపిస్తున్నాం అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కుల గణన ఎంతగానో ఉపయోగపడుతుంది, దేశానికి తెలంగాణ రోల్ మోడల్ కాబోతుంది, అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొనే ప్రశ్నలు తయారు చేశాం, కుల గణన ఒక విప్లవాత్మక నిర్ణయం అన్నారు.

## మీ భవిష్యత్తునే రాష్ట్ర భవిష్యత్తుగా చూస్తాం

(మొదటి పేజీ తరువాయి)

సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "భవిష్యత్తు ఈ రోజు కోసం సిద్ధపడే వారిదే" అని చెప్పిన మహనీయుడు పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఆలోచనలను ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ముందుకు తీసుకుపోతున్నదని అన్నారు. విద్య వ్యవస్థకు పునాదులు వేసిన నెహ్రూ బాటలోనే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు ఐదు వేల కోట్ల రూపాయలు వెచ్చించిందని వెల్లడించారు.

అదే విధంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలల మరమ్మత్తులకు 100 కోట్లకు పైగా కేటాయించి విద్యార్థులకు సకల సౌకర్యాలు వసతులు కల్పించిందన్నారు. గత 10 ఏళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు పోషకాహారం అందించడానికి మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచలేదన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి మండలి సభ్యులందరం ఆలోచన చేసి విద్యార్థులకు 40% మెస్ చార్జీలు పెంచామన్నారు.

గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పాఠశాలల ప్రారంభం రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్ అందించలేదన్నారు. ప్రజా ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం పాఠశాల ప్రారంభమైన రోజునే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలను అందించిందని వివరించారు.

దేశానికి స్వాతంత్రం సిద్ధించిన తర్వాత గుండు సూది సైతం ఉత్పత్తి చేయలేని ఈ దేశంలో పంచవర్ష ప్రణాళికలు ఏర్పాటు చేసి భారతదేశం యొక్క పారిశ్రామికీకరణ, శాస్త్రీయ అభివృద్ధి, విద్యా విస్తరణకు నెహ్రూ పునాదులు వేసినందునే అంతరిక్షంలోకి రాకెట్లను పంపే అభివృద్ధికి దేశం పురోగతి చెందిందని వెల్లడించారు. ఆధునిక దేవాలయాలు పిలుచుకునే బహుళార్థక సార్థక ప్రాజెక్టులు ఆయన ఆలోచనలే అని చెప్పారు.

కృష్ణానదిపై నాగార్జునసాగర్, గోదావరి నదిపై ఎస్సారెస్పీ ప్రాజెక్టులు నిర్మించి ఈ రాష్ట్రం మీదుగా రెండు జీవ నదులు పారించేందుకు చాచా నెహ్రూ వేసిన పునాదుల ఫలితంగానే తెలంగాణలో లక్షల ఎకరాలకు, వేల గ్రామాలకు సాగు తాగు నీరు అందుతున్న దన్నారు. శాస్త్రీయ విద్య, ఉపాధి కల్పనకు ఐఐటీలు, ఎయిమ్స్ వంటి సంస్థల స్థాపనకు నెహ్రూ వేసిన పునాదులే అని చెప్పారు.

భిన్నత్వంలో ఏకత్వంతో ఈ దేశాన్ని నడిపి అటు అమెరికా కూటమి ఇటు రష్యా కూటమికి దూరంగా అలీన విధానంతో సమదూరం పాటించి స్వతంత్రంగా వ్యవహరించి ప్రపంచ దృష్టిని మన తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ ఆకర్షించారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించిన నెహ్రూ జీవితం ఆయన అనుసరించిన అలీన విధానం అమలు చేసిన పంచవర్ష ప్రణాళికలు సైంటిఫిక్ టెంపర్మెంటు ఈ దేశానికి ఇప్పటికీ ఎప్పటికీ దశా దిశా నిర్దేశంగా ఉంటాయన్నారు.



చాచా నెహ్రూ జయంతి సందర్భంగా చిన్నారులకు పలకలు, పెన్నులు పంపిణీ చేస్తున్న బెంగాలీ అసోసియేషన్ ప్రతినిధులు

## ఆశ్రిత హోంలో చాచా నెహ్రూ జయంతి వేడుకలు

### బెంగాలీ సమితి ఆధ్వర్యంలో చిన్నారులకు పెన్నులు, పలకలు పంపిణీ

**చార్మినార్, నవంబర్ 14(నమస్తే ఉదయం):** భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను బెంగాలీ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం పాతబస్తీ



చాచా నెహ్రూ జయంతి సందర్భంగా చిన్నారులతో కలిసి కేక్ కట్ చేస్తున్న బెంగాలీ అసోసియేషన్ ప్రతినిధులు

దూద్ బౌలిలోని ఆశ్రిత హోంలో తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్ ఆధ్వర్యంలో బాలికలకు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రతినిధులు మనోరంజన్,చేలాలే మైతీతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా తిరుగుబాటు నుంచి తప్పించుకోలేరు

(మొదటి పేజీ తరువాయి)

నువ్వు చేసే తప్పులకు, నేరాలకు, అక్రమాలకు చిడతలు వాయిస్తూ చెక్క భజన చేయాలా? పీడిత వర్గాలకు అండదండగా నిలబడటమే మా బాధ్యత. మాకు ఉద్యమాలు కొత్త కాదు, అరెస్టులు కొత్త కాదు.

నన్నో, కేటీఆర్‌నో, మా ఎమ్మెల్యేలను అరెస్టు చేయండి కానీ అమాయక గిరిజన రైతులను అరెస్టులు చేయడం సరికాదు.మా భూమి మాకు కావాలి అని పోరాటం చేస్తే వేధిస్తరా? మీరు ఎన్ని రకాలుగా మమ్మల్ని వేధించినా మీ మోసపూరిత వైఖరి మీద బీఆర్ఎస్ చేసే పోరాటం ఆగదు. ఇదేం ప్రజాస్వామ్యం. ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యం ఇస్తున్న అని చెప్పినవు. ఆరోజు మల్లన్న సాగర్ లో రెండు రోజులు నిరాహార దీక్ష చేసినవు. నీకు రక్షణ ఇచ్చినం కదా?నిన్ను అడ్డుకోలేదు, అరెస్ట్ చేయలేదు.

మా లీడర్ ఆఫ్ అపోజిషన్ మా మధుసూదనాచారి లగచర్లకు వెళ్తే అడ్డుకున్నవు.ఆర్ఎస్ ప్రవీణ్, కార్తీక్ రెడ్డి లను అడ్డుకున్నవు. ఎంపీ అరుణ వెళ్లకుండా అడ్డుకున్నవు. తొమ్మిది నెలల గర్భిణీ మీద చాతి మీద తొక్కుతూ ఇంట్లోకి వెళ్లారు. ఇదేనా మీరు చేసే పాలన? ఇదేనా ప్రజాపాలన? అక్రమంగా అరెస్టు చేసి నరేందర్ రెడ్డి, కేటీఆర్ మీద కేసులు పెడుతవు కావొచ్చు. నిన్ను గద్దె దించడం మాత్రం ప్రజలు మరిచిపోరు. హైదరాబాద్ లో 14వేల ఎకరాల్లో భూమి తయారు చేసిండు కేసీఆర్. ఫార్మాసిటీ కోసం ఉన్న భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తడట. పచ్చటి పొలాల్లో చిచ్చు బెడుతున్నడు. ఆనాడు ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన నేడు రాష్ట్రంలో కనిపిస్తున్నది. ఇందిరమ్మ పాలన అంటే ఇదేనా? ఫార్మా సిటీ పెట్టాలంటే గత ప్రభుత్వం సేకరించిన 14వేల ఎకరాల్లో పెట్టు.

కొడంగల్, జహీరాబాద్ లలో ఫార్మాసిటీ భూముల సేకరణ నిర్ణయం ఉపసంహరించుకో.

నీ ప్రాధాన్యం అదానీ.. నీ ప్రాధాన్యం నీ అల్లుళ్లు.

దళిత, గిరిజన, పేదల పక్షాన మేం పోరాటం చేస్తం. బీఆర్ఎస్ పార్టీ నిలబడుతది. సమాధానం చెప్పలేక కేటీఆర్ మీద కుట్ర చేస్తున్నవు. నువ్వు, కోదండరాం, దామోదర్ రాజనర్సింహ ప్రజల్ని రెచ్చగొట్టారు. ఆనాడు మీమీద కేసులు పెట్టలేదు. ప్రశ్నించే గొంతు కేటీఆర్ మీద కేసులు పెడతరా? రిమాండ్ రిపోర్టులో ఏం రాసారో తెలియదు అన్నారు నరేందర్ రెడ్డి. కేటీఆర్‌ని కూడా ఇందులో ఇరికించే ప్రయత్నం చేసారు అన్నడు. చదివే అవకాశం లేకుండా తప్పుడు రిమాండ్ రిపోర్టులో సంతకం పెట్టించారు అన్నడు.

నాకే సంబంధం లేదు, కేటీఆర్ ను ఎందుకు ఇరికించారు అని చెప్పిండు. రిమాండ్ రిపోర్టుపై ఒత్తిడి చేసి సంతకం పెట్టించారు, మేజిస్ట్రేట్ ముందుకు కూడా ఇదే చెప్పాను అన్నడు.నరేందర్ రెడ్డిని జైలులో పెట్టి భూములు గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించిన కొడంగల్ ప్రజల మీద నీ ప్రేమ ఇంతేనా రేవంత్ రెడ్డి?

బడా ఫార్మా కంపెనీల మీద, నీ అల్లుడి మీద ప్రేమ ఉంది తప్ప రైతులు, గిరిజనుల మీద లేదు. బడా బడా బాబులకు భూములు కట్టబెడతరా? ముఖ్యమంత్రి ఉన్నది ఇందుకేనా?నరేందర్ రెడ్డి ధైర్యంగా ఉన్నరు, బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది. మాకు న్యాయం మీద, న్యాయస్థానం మీద నమ్మకం ఉంది. నిర్దోషిగా నరేందర్ రెడ్డి బయటకు రావడం ఖాయం.

## 21ఏళ్లకు ఎమ్మెల్యేగా పోటీ..!

(మొదటి పేజీ తరువాయి)

యూని వర్సిటీలు నిర్వీర్యమయ్యే పరిస్థితి. అందుకే ప్రజా ప్రభుత్వం ఏర్పడ గానే యూనివర్సిటీలకు వీసీలను నియమించాం. త్వరలోనే యూని వర్సిటీల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయబోతున్నాం. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం దేశంలోనే మొట్టమొదటిసారి విద్యా కమిషన్ నియమించుకున్నాం.26,854 ప్రభుత్వ పాఠశాలల్లో 26 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 11వేల పై చిలుకు ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో 36 లక్షల విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టను పునరుద్ధరించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్ళండి. విద్యార్థుల సమస్యలు తెలుసుకోండి.

వారంలో రెండు రోజులు ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షిం చాలని ఇప్పటికే కలెక్టర్స్ ను ఆదేశించాం. హాస్టల్స్‌లో కలుషిత ఆహారం సరఫరా చేసే వారిని కఠినంగా శిక్షిస్తాం. నాసిరకం సరు కులు సరఫరా చేస్తే ఊచలు లెక్కబెట్టాల్సిందే. ప్రభుత్వ హాస్టల్స్ లో కాస్మోటిక్, డైట్ చార్జీలు పెంచి ఘనత మన ప్రభుత్వానిది. విద్యార్థులారా.. మీరే ఈ తెలంగాణకు పునాదులు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే మాలాంటి వారు ఈ వేదికపై ఉన్నాం.

విద్యకు ప్రాధాన్యతనిస్తేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుంది. తెలంగాణ గురుకులాల్లో సన్నబియ్యంతో మంచి ఆహారం అందించాలని సన్న వడ్లు పండించే రైతులకు రూ.500 బోనస్ అందిస్తున్నాం. మీరు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే ప్రజా ప్రతినిధులు, డాక్టర్స్, లాయర్స్, ఇంజనీర్స్, ఉన్నతాధికారులుగా ఎదగాలి. కుక్క పిల్ల చనిపోతే డాక్టర్ ను జైల్లో వేసిన పరిస్థితి ఆనాటి ముఖ్యమంత్రిది. మాసాయిపేట విద్యార్థులు చనిపోతే కన్నీరు కూడా కార్చలేదు ఆనాటి ముఖ్యమంత్రి. కానీ ఈ ముఖ్యమంత్రి మీతో నడిచి మీతో చేయి కలుపుతున్నాడు. ఇవాళ మీతో కలిసి బాలల దినోత్సవం నిర్వహించుకుంటున్నాడు. దీనికి కారణం ప్రభుత్వం మారింది. రాష్ట్రంలో మార్పు వచ్చింది. తెలంగాణ సమాజం వ్యసనాల వైపు వేగంగా పరుగెత్తుతోంది.

చదువుకునే విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ కు బానిసలు అవుతున్న పరిస్థితి. వ్యసనాలకు బానిసలం కామని విద్యార్థులంతా నాకు మాట ఇవ్వండి. సమాజంలో ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాలకు చేరతామని చెప్పండి. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకుంటున్నాం. చదువుతో పాటు క్రీడల్లో రాణించండి.. మట్టిలో మాణిక్యాలు వెలికితీసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది.

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తీసుకురాబోతున్నాం. మీ అభ్యున్నతికి కోసం ప్రభుత్వం పని చేస్తుంది. ఈ ప్రయత్నంలో ఎన్ని అడ్డంకులు వచ్చినా... ముళ్ల కంచెను తొలగించి బంగారు బాట వేసే బాధ్యత నేను తీసుకుంటా. ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు 25ఏళ్ల వయసు నిబంధన ఉంది. 21ఏళ్లకు ఎమ్మెల్యేగా పోటీ చేసే హక్కు కోసం అసెంబ్లీలో రెజల్యూషన్ మూవ్ చేయాలని శ్రీధర్ బాబు గారికి విజ్ఞప్తి చేస్తున్నా. దీనివల్ల రాజకీయాల్లో యువతరానికి అవకాశాలు పెరుగుతాయి. మీ కళ్ళల్లో కాంతిని మాకు సంపూర్ణ విశ్వాసం, సంతోషాన్ని కలిగించింది. కుల గణన సర్వే కోసం అధికారులు ఇంటింటికి వస్తున్నారు. విద్యార్థులంతా మీ తల్లిదండ్రులకు చెప్పండి.కులగణనకు సహకరించి విజయవంతం చేయండి. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అందాలంటే కులగణన సర్వే జరగాలి. సామాజిక న్యాయం జరగాలంటే కులగణన సర్వే జరగాలి. కొంతమంది కుట్ర పూరితంగా కులగణన సర్వేపై అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. ఈ కుట్రలను తిప్పికొట్టాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉంది.ఇది ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని తొలగొంచడానికి కాదు. కులగణన సర్వే మెగా హెల్త్ చెకప్ లాంటిది. కులగణన సర్వేకు అడ్డు వస్తే వారిని ద్రోహులుగా భావించండి.

## రేవంత్ రెడ్డిది మిడిమిడి జ్ఞానం

(మొదటి పేజీ తరువాయి)

కాళేశ్వరంమీద సీబీఐ విచారణకు డిమాండ్ చేశాం. సీఎం విచారణ కోరారా? మరి బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే అన్నట్లు కదా? ఫోన్ ట్యాపింగ్ విషయంలో మేం హైకోర్టుకు వెళ్లాం. దీన్ని కూడా సీబీఐకి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. విచారణ సరిగ్గా జరిగితేనే తప్పు ఎవరుచేశారో ప్రజలకు అర్థ మవుతుంది కదా?

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహారశైలి తెలం గాణ అభివృద్ధికి వ్యతిరేకంగా ఉంది. బీఆర్ఎస్ వైఫల్యాలను, కాంగ్రెస్ పాలనాపరమైన అసమర్థత నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఈ రెండు పార్టీలు పోటీ పడుతున్నాయి. కేంద్రమంత్రులు ఏం చేయాలి? ఏం చేస్తున్నారనే విషయంలో.. కేటీఆర్, కేసీఆర్ ఇచ్చే సర్టిఫికెట్లు మాకు అవసరం లేదు.

బీఆర్ఎస్ పాలనలో.. ప్రధానమంత్రి తెలం గాణకు వచ్చి ప్రతిష్టాత్మకమైన, తెలంగాణ అభివృద్ధికి దోహదపడే ప్రాజెక్టులు ప్రారంభించడానికి వస్తే ఫాం హౌజ్ దాటి బయటకు రాని కేసీఆర్, కేటీఆర్ కు కేంద్రమంత్రుల గురించి మాట్లాడే కనీస అర్హత కూడా లేదు. మేం బీఆర్ఎస్ పక్షం కాదు.. కాంగ్రెస్ పక్షం కాదు.. మేం ప్రజాపక్షం, తెలంగాణ మీడియా పక్షం. ఈ విషయాన్ని చాలాసార్లు చెప్పాను. మళ్లీ చెబు తున్నాను. అనవసరంగా.. ఒకరి ఒకరు బురద జల్లుకునే ప్రయత్నంలో బీజేపీ గురించి తప్పుగా (అసత్యాలు) మాట్లాడితే ఊరుకోం.

వికారాబాద్ జిల్లా కలెక్టర్ మీద దాడి ఘటనను ఖండిస్తున్నాం. అధికారులపై దాడులు సరికాదు. ఇందుకు బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలి తప్ప.. అమాయక గ్రామస్తుల మీద అక్రమ కేసులు పెట్టడం సరికాదు. సీఎం సొంత నియోజకవర్గంలో జరిగిన ఘటన. ఆయన తన ప్రజలతో మాట్లాడాలి. అంతే తప్ప దీని ద్వారా కూడా రాజకీయ ప్రయోజనం ఆశించడం సరికాదు. మహారాష్ట్ర, జారండ్ రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి రాబోతుంది. సందేహం అక్కర్లేదు. పరిస్థితులు బీజేపీ కూటమికి అనుకూలంగా ఉన్నాయి.

భారతదేశం బొగ్గు, గనుల రంగంలో సాధిస్తున్న ప్రగతిని, ఆధునిక సాంకేతికత వినియోగం, కార్మికుల భద్రత, సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలను ఈ పెవిలియన్ ద్వారా సందర్శకులకు వివరిస్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో బొగ్గు రంగంలో భారతదేశం ఆత్మనిర్భరత సాధించే దిశగా ముందుకెళ్తోంది.

ఇంధన భద్రత, సృజనాత్మకత, సుస్థిర మైనింగ్ పద్ధతులు, పర్యావరణ సుస్థిరత, బాధ్యతాయుత మైనింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టిసారించాం. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ ని వినియోగించడం, కార్బన్ ఫుట్-ప్రింట్ ను తగ్గించడం, భారత్ కీ గ్రీన్ ఎనర్జీ గోల్స్ కు అనుగుణంగా పనిచేయడంపై %జ×ూ% ప్రత్యేక దృష్టిసారించింది. ప్రపంచంలోనే కోలిండియా మూడో అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ. అలాంటి ప్రతిష్టాత్మక సంస్థ.. ఈ ఏడాది స్వర్ణోత్సవాలు జరుపు కుంటోంది. సంవత్సరం పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. బొగ్గు ఉత్పత్తిలో ఆత్మనిర్భరత సాధించడం, అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగా గనుల నిర్వహణ తదితర అంశాలను కోలిండియా టార్గెట్‌గా పెట్టుకుని ముందుకెళ్తోంది. కార్మికుల భద్రతను ప్రథమ ప్రాధాన్యతగా పెట్టుకుంది. అటు మైనింగ్ లోనూ.. విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకునే ప్రయత్నంలో ఉన్నాం. అదే సమయంలో.. విదేశాల్లో ఉండే క్రిటికల్ మినరల్ బ్లాక్స్ వేలంలో పాల్గొని..అక్కడ ఉత్పత్తి చేసి మన దేశంలో వినియోగించుకునేలా కాబిల్ ఏర్పాటుచేసి ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నాం.

తాజా బడ్జెట్‌లోనూ క్రిటికల్ మినరల్ మిషన్ ను ప్రకటించి.. ఇందుకోసం ప్రత్యేక నిధులను మోదీ సర్కారు కేటాయించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అర్జెంటీనాలో పలు బ్లాక్‌లను వేలంలో దక్కించు కున్నాం . అక్కడ ఎక్స్‌ప్లొరేషన్ (తవ్వకాల) పనులను త్వరలోనే ప్రారంభిస్తాం. దీంతోపాటుగా సముద్రాల్లో ఉన్న మినరల్స్ ను సద్వినియోగం చేసుకునేందుకు.. ఆఫ్ షోర్ మైనింగ్ పైనా ప్రత్యేకంగా దృష్టి సారించాం. ఆఫ్ షోర్ పై 10 బ్లాకుల వేలానికి అంతా సిద్ధమైంది. 2-3 నెలల్లో ఈ బ్లాకుల వేలం వేస్తాం.



పాండురంగానగర్ లో రూ. 22 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ మోండ్ర సంగీత గౌరీ శంకర్

## డివిజన్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తాం: కార్పొరేటర్ సంగీత

### సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**రాజేంద్రనగర్, నవంబరు14(నమస్తే ఉదయం):** అత్తాపూర్ డివిజన్ పాండురంగానగర్ లో భానోదయ హై స్కూల్ సమీపంలో సీసీ రోడ్డు పనులకు గురువారం స్థానిక కార్పొరేటర్ మోం ద్ర సంగీత గౌరీశంకర్ భూమి పూజ చేశారు. రూ.22లక్షలతో ఈ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు రాక పనులు కొంత ఆలస్యం అవుతున్నాయని గుర్తు చేశారు. అయినా అత్తాపూర్ డివిజన్ పరిధిలోని బస్తీలు, కాలనీలలో దశల వారిగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఆమె వెల్లడించారు. బస్తీలలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. పాండురంగానగర్ లో సీసీ రోడ్డు పనులు చేపట్టడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మోంద్ర కొమురయ్య, వివిధ పార్టీల నాయకులు వనం శ్రీరాంరెడ్డి లజన్ సింగ్, ముఖేశ్ బిరాదర్, విజయ్ రావత్, వర్క్ ఇన్స్పెక్టర్ ఎ.రాజు తదితరులు పాల్గొన్నారు.

## మొదటి ప్రధాని చాచా నెహ్రూ దేశానికి చేసిన సేవలు మరువలేనివి

### రాజేంద్ర నగర్ గ్రంధాలయంలో నెహ్రు జయంతి

**రాజేంద్రనగర్, నవంబరు 14(నమస్తే ఉదయం):** భారత మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతిని రాజేంద్రనగర్లో ఘనంగా నిర్వహించారు. గురువారం చిన్నపిల్లల ప్రేమికుడు చాచా నెహ్రు జయంతి సందర్భంగా రాజేంద్ర నగర్ గ్రంధాలయంలో చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ



రాజేంద్రనగర్ గ్రంథాలయంలో చాచా నెహ్రూ జయంతి వేడుకల్లో పాల్గొన్న సిబ్బంది

పాఠకులు, వక్తలు, దేశానికి నెహ్రూ చేసిన సేవలు కొనియాడారు. నెహ్రు దేశానికి చేసిన సేవలు గర్వకారణమన్నారు. ప్రజాస్వామ్య విలువలు, దేశాభివృద్ధికి ఎంతగానే సేవాలను అందించారని అన్నారు. ఈ కార్యక్రమంతో రక్షణశాఖ విశ్రాంతి అధికారి బి.వి.రావు,ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు నరసింహులు, తేజస్విని, గ్యాస్ డైరెక్టర్ పి.రమేష్, ఆషా వర్కర్ మీన, గ్రంధాలయ అధికారి పి.శ్రీనివాసులు, పాఠకులు పాల్గొన్నారు.

## విత్తనపత్తి రైతులపై దోపిడీని అరికట్టాలి

### నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్

**గద్వాల, నవంబర్ 14(నమస్తే ఉదయం):** శాంపిల్ తీసిన తర్వాత జి ఓ టి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధిస్తేనే విత్తనాలను తీసుకెళ్లాలని గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. జిన్నింగ్



రైతులతో మాట్లాడుతున్న రంజిత్ కుమార్

చార్జీలు , ఇన్సూరెన్స్ ల పేరిట దోపిడిని ఆపాలన్నారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గట్టు మండలం తుమ్మలచెరువు గ్రామంలో బోయ గోవిందు అనే రైతు పొలాన్ని పరిశీలిస్తూ గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....దశాబ్దాలుగా సీడ్ పత్తిని సాగు చేస్తున్న రైతులు మాత్రం అప్పలపాలవుతుంటే కంపెనీలకు రైతులకు మధ్యవర్తులుగా ఉన్న ఆర్గనైజర్లు మాత్రం కోట్లకు పడగలెక్కుతున్నారని, దీనికంతటికి కారణం రైతులపై జరుగుతున్న దోపిడేనని అన్నారు. గతంలో శాంపిల్ తీసిన తర్వాత పాస్ అయితేనే మిగతా విత్తనాలను తీసుకెళ్లే వారిని కానీ ప్రస్తుతము విత్తన పత్తి ని మొత్తం తీసుకెళ్లి ఫెయిల్ కాకున్నా,అయినట్లు చెప్తూ రైతులను మోసం చేస్తున్నారని, అలాగే జిన్నింగ్ పేరిట, ఇన్సూరెన్స్ పేరిట మోసాలకు పాల్పడుతున్నారని, జిన్నింగ్ చార్జీలను సీ.సీ.ఐ నార్మ్స్ ప్రకారం కాకుండా,అత్యధికంగా వసూలు చేస్తున్నారని అలాగే ఇన్సూరెన్స్ పేరిట కూడా దోపిడీ చేస్తున్నారని అన్నారు. పెట్టుబడులు పెరుగుతున్నందున విత్తన ప్యాకెట్ పై రేట్లు కూడా పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు . ఈ విషయాలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తూ, త్వరలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి కార్యచరణ చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు శ్రీనివాస్ యాదవ్, ప్రేమ్ రాజ్, అంజి, పెద్ద నరసింహులు,జంగిలప్ప రైతులు నరసింహులు, చిన్న గోవిందు,ఉలిగప్ప, పరమేశు నరేష్,దానప్ప,రాజు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారికి స్వర్ణ వైజయంతీ మాల

### కానుకగా సమర్పించిన మాజీ చైర్మన్ మనవరాలు

**తిరుమల,నవంబర్ 14(నమస్తే ఉదయం):** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశ్వరస్వామికి రూ.2కోట్ల విలువైన బంగారు ఆభరణాన్ని కానుకగా సమర్పించారు. టీటీడీ మాజీ చైర్మన్ డీకే ఆదికేశవులనాయుడు మనుమరాలు చైతన్య శ్రీవారికి స్వర్ణ వైజయంతీ మాలను కానుకగా అందించారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు చేతుల మీదుగా వైజయంతీ మాలను శ్రీవారికి సమర్పించారు. ఈ స్వర్ణమాలను శ్రీవారి ఉత్సవమూర్తులకు అలంకరించనున్నట్లు టీటీడీ చైర్మన్ పేర్కొన్నారు. మరో స్వర్ణ వైజయంతీ మాలను తిరుచానూరు పద్మావతీ అమ్మవారికి సైతం కానుకగా సమర్పించనున్నట్లు చైతన్య తెలిపారు. శుక్రవారం పద్మావతి అమ్మవారిని దర్శించుకొని.. మాలను దేవస్థానానికి కానుకగా అందించనున్నట్లు ఆమె వివరించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

**గద్వాల, నవంబర్ 14(నమస్తే ఉదయం):** గద్వాల పట్టణ కేంద్రంలో బివిఎం ఫంక్షన్ హాల్లో జరిగిన డి.విజయ్ కుమార్ రెడ్డి, డి.మైపాల్ రెడ్డి బావమరిది విశ్వనాథ్ రెడ్డి దంపతుల రిసెప్షన్ వేడుకలు గురువారం జరిగాయి. ఈ రిసెప్షన్ కార్యక్రమంలో వనపర్తి రోడ్ మాజీ మార్కెట్ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి పెద్దలు మూలమల్ల లోకా రెడ్డి, ఏఎస్ఐ మూలమల్ల గోపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బి రాములు, నాయకులు మూలమల్ల విక్రమ్ కుమార్ రెడ్డి, డి. రాజవర్ధన్ రెడ్డి కె.జగతి , బంధుమిత్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





డాక్టర్ వేషధారణలో అన్న ఎ.మన్ దీప్తో స్ప్రింగ్ ఫీల్డ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ పి.జగన్మోహన్ రెడ్డి, పి.అనిత రెడ్డిలు




ఉడంగడ్డ అంగన్ వాడీ కేంద్రంలో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎ.సదాలక్ష్మి



డాక్టర్ వేషధారణలో మని దీప్

## రాజేంద్రనగర్ సర్కిల్లో బాలల దినోత్సవం

**రాజేంద్రనగర్, నవంబరు14(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో గురువారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చిన్నారులు వివిధ వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు.

దేశభక్తులు, డాక్టర్లు, ఇంజనీర్లు, స్వాతంత్ర్య సమరయోధులు ఇలా పలువురు వేషధారణలతో పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. రాజేంద్రనగర్ స్ప్రింగ్ ఫీల్డ్ హై స్కూల్లో ప్రిన్సిపాల్ పి.జగన్మోహన్రెడ్డి, పి.అనితారెడ్డిల ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

డాక్టర్లుగా, న్యాయవాదులుగా, స్వాతంత్ర్య సమర యోధులుగా చిన్నారులు వేసిన వేషధారణలను పలువురుని ఆకట్టుకున్నాయి.

**నేటి బాలలే రేపటి పౌరులు అని చెప్పిన పండిట్ జవహర్లాల్ నెహ్రు :**

భారత తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రు నేటి బాలలే రేపటి పౌరులు అని చాటి చెప్పారని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎ.సదాలక్ష్మి గుర్తు చేశారు.

అందుకే ఆయన పుట్టిన రోజైన నవంబరు 14ను బాలం దినోత్సవంగా ప్రకటించారని తెలిపారు. ఉడంగడ్డ అం గన్వాడీ కేంద్రంలో గురువారం సదాలక్ష్మీ ఆధ్వర్యంలో చాచా నెహ్రు చిత్రపటానికి పూల మాలలు చేసి నివాళులర్పించారు. పండిట్ జవహర్లాల్ నెహ్రు. సేవలను గుర్తు చేసుకున్నారు.

## బాల కార్మిక వ్యవస్థను అరికట్టాలి

### :రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి పి.శ్రీదేవి

**శంషాబాద్, నవంబర్ 14(నమస్తే ఉదయం):** బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాల్సిన అవసరం ఉందని రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి , కార్యదర్శి పి శ్రీదేవి అన్నారు. గురువారం బాలల దినోత్సవం పురస్కరించుకొని శంషాబాద్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు కు రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి , కార్యదర్శి పి శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు బాల్య వివాహాలను అరికట్టాలన్నారు.

బాల కార్మికులుగా పనిచేయకుండా ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 1098 కి ఫోన్ చేయవచ్చన్నారు. పోక్సో చట్టం పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మొబైల్కు దూరంగా ఉండాలని అలవాటు కాకూడదని రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి , కార్యదర్శి పి శ్రీదేవి తెలియజేశారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ ఉచిత న్యాయ సహాయం పొందడానికి టోల్ ఫ్రీ నెంబర్ స్టిక్కర్ రిలీజ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్ నాయక్,మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ అర్షద్ అలీ,బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రామగల్ల వెంకటేష్,హెడ్మాస్టర్ సువర్ణ,మహర్షి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొనమొళ్ళ శ్రీనివాస్, డిఎల్ఎస్ఎ పిఎల్వీలు సంజీవ, బాలారెడ్డి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.






బాలల దినోత్సవంలో ప్రసంగిస్తున్న రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి పి.శ్రీదేవి, ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

## వక్ఫ్ బోర్డు అధికారుల నిర్లక్ష్యమే కబ్జాలకు కారణం

### - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, నవంబర్ 14(నమస్తే ఉదయం):** వక్ఫ్ బోర్డు అధికారుల నిర్లక్ష్యమే కబ్జాలకు కారణమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ...

52 (A) వక్ఫ్ చట్టం క్రింద కబ్జాదారుల ఎందుకు కేసులు నమోదు కాలేదని తీవ్రంగా విమర్శించారు.

వక్ఫ్ సీ.ఈ. ఓ. ఆడిటింగ్ ఇన్స్పెక్టర్, ముత్తవ్వల్లికి తెలియకుండానే కబ్జాలు జరిగాయా? అని ఆయన ప్రశ్నించారు. ఇటీవల వక్ఫ్ బోర్డు సి. ఈ. ఓ. తమ సర్వే నెంబర్లలో ఉన్న భూములకు రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని ప్రకటించడంతో మల్కాజిగిరి సర్కిల్ ప్రాంతంలో దాదాపు 70 కాలనీలు,బస్తీలకు చెందిన పేద ప్రజలు దిక్కుతోచని స్థితిలో పడిపోయారని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ఆరోపించారు.సీ.ఈ. ఓ

రిజిస్ట్రేషన్ల నిలిపివేత కోరుతూ వక్ఫ్ బోర్డు భూములున్న సర్వే నెంబర్లను విడుదల చేస్తూ సదరు సర్వే నెంబర్లలో రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని కోరారు.




50, 100 గజాలలో ఇండ్లు నిర్మించుకున్న పేదవారిని ఇబ్బంది పెడుతున్న వక్ఫ్ బోర్డు అధికారులు మరి ఎకరాల కొద్ది కబ్జాలు చేసిన బడాబాబుల మీద ఎందుకు చట్ట ప్రకారం కేసులు పెట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.గెజిట్ నెంబర్ 6(A) తేదీ 9/02/1989. వక్ఫ్ బోర్డ్ భూమి లిస్ట్లోని తమ భూమి అని చెప్తున్నా మల్కాజిగిరి సర్కిల్లోని సర్వే నెంబర్ 398,399లో దాదాపు 20 ఎకరాల ఖాళీగా ఉన్న భూమి రిజిస్ట్రేషన్ చట్టం సెక్షన్ 22A నిషేధిత జాబితాలో ఉన్న ఆ ఖాళీ భూమిని తమది అంటూ ఇతరులు పోలీస్ ల సహకారంతో కబ్జాలో వున్నారు. ఈ భూమిని కాపాడాల్సిన వక్ఫ్ బోర్డ్ సీఈవో, స్పెక్టర్ ఆఫ్ ఆడిటర్, ముతావలి వక్ఫ్ బోర్డ్ చట్టం సెక్షన్ 52A కింద కేస్లు నమోదు చేయడంలో విఫలం అయ్యారు.


ఇప్పటికైనా ఆ భూమిని కాపాడాలని కబ్జా చేసిన వాళ్లపై వక్ఫ్ బోర్డ్ చట్టం సెక్షన్ 52A కింద పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేస్లు నమోదు చేయాలని ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## బ్యాంకు ఖాతాదారులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి:డీజీఎం తుషార్ కాంత్ ఝా

**ఖైరతాబాద్, నవంబర్ 14(నమస్తే ఉదయం):** బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు డీజీఎం తుషార్ కాంత్ ఝా అన్నారు. గురువారం బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖైరతాబాద్ బ్రాంచ్ లో కస్టమర్ ఇంటరాక్షన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు డీజీఎం తుషార్ కాంత్ ఝా మాట్లాడుతూ... బ్యాంకు కస్టమర్లకు అనేక ప్రయోజనాలను చేకూర్స్తోందన్నారు.

కస్టమర్కు పూర్తి భద్రత కల్పించడమే కాకుండా మెరుగైన సేవలు అందిస్తూ వినూత్న పథకాలను కస్టమర్లకు అందించడానికి శ్రీకారం చుట్టిందన్నారు మారుతున్న మానవ జీవితంలో ఎన్నో మార్పులు వస్తున్న తరుణంలో బ్యాంకు డిజిటలైజేషన్ బ్యాంకింగ్తో ముందుకు వెళుతుందన్నారు. ప్రతి కస్టమర్ బ్యాంకు కుటుంబ సభ్యుడిగా భావిస్తామన్నారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా కస్టమర్లకు జీవిత బీమా, ఆరోగ్య భీమా, డిపాజిట్లపై మంచి వడ్డీ రేటును ఇస్తుందన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖైరతాబాద్ బ్రాంచ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎన్ ప్రతాప్ కుమార్, ఏజీఎం ఏ వి ఎల్ నరసింహారావులతో పాటు కస్టమర్లు పాల్గొన్నారు.





కస్టమర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న తుషార్ కాంత్ ఝా, సమావేశంలో పాల్గొన్న బ్యాంక్ ఖాతాదారులు



# జీబ్రా మంచి కంటెంట్ - మెగాస్టార్


టాలెంటెడ్ హీరో సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హైలీ యాంటిసిపేటెడ్ మల్టీ స్టారర్ జీబ్రా. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. జీబ్రా మూవీ నవంబర్ 22న థియేటర్లలోకి రానుంది. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి లాంచ్ చేశారు. ట్రయిలర్ సినిమా ప్రధాన కథాంశాన్ని రివిల్ చేస్తోంది, ఇది వాస్తవ సంఘటనల నుండి ప్రేరణ పొందింది, బ్యాంకు ఫ్రాడ్ చుట్టూ తిరిగే కథాంశం. ఆర్థిక నేరాల డేంజరస్ వరల్డ్ లో చిక్కుకుంటాడు హీరో. రెస్పెక్ట్ అల్టిమేట కరెన్సీ అని భావించే రూత్ లెస్ గ్యాంగ్‌స్టర్ డాలీ నుంచి అతనికి పెద్ద ముప్పు ఉంటుంది. ఈ డేంజర్ నుండి తప్పించుకోవడానికి, హీరో, ఫ్రెండ్స్ గ్యాంగ్ తీసుకున్న రిస్క్ ని ఎక్సయింటింగ్ గా ప్రజెంట్ చేస్తోంది.

ఈ మూవీ సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లింగ్ అంశాలతో పాటు రోమాన్స్, ఫన్ బ్లెండ్‌ని అద్భుతంగా అందిస్తోంది.

సత్యదేవ్ హీరోగా అదరగొట్టారు, విలన్‌గా డాలీ ధనంజయ టెర్రిఫిక్‌గా వున్నారు. సునీల్ పాత్రలో కూడా నెగెటివ్ షేడ్స్ వున్నాయి. సత్య కామిక్ రిలీఫ్ అందించారు. సత్యదేవ్ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటించింది. సత్యరాజ్ కూడా తనదైన ముద్ర వేశారు. ఈశ్వర్ కార్తీక్ బ్రిలియంట్ రైటింగ్మ స్టైలిష్ టేకింగ్‌తో ఆకట్టుకున్నాడు. సత్య పొన్మార్ కెమెరా పనితనం ప్రత్యేకంగా నిలిచింది, రవి బస్రూర్ తన ఎనర్జిటిక్ స్కోర్‌తో విజువల్స్‌ని ఎలివేట్ చేశాడు. పద్మజ ఫిల్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ గ్రాండ్ ప్రొడక్షన్ డిజైన్ ప్రతి ఫ్రేమ్‌లో స్పష్టంగా కనిపిస్తుంది. ఎస్ శ్రీలక్ష్మి రెడ్డి సహ నిర్మాత. మీరాఖ్ డైలాగ్స్ రాస్తుండగా, ఎడిటింగ్‌ని అనిల్ క్రిష్ ఎడిటర్ . టీజర్, ప్రోమోలు సంచలనం సృష్టించగా, ట్రైలర్ వాటిని మరో స్థాయికి తీసుకెళ్లింది.


జీబ్రా మెగా ఈవెంట్‌లో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ..కొన్ని ఫంక్షన్స్ కి రావడం ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. ప్రేమతో పిలిస్తే వస్తాను. నాకు ప్రేమ కావాలి, అభిమానం కావాలి. ఇక్కడ ఆ ప్రేమ అభిమానం మెండుగా లభిస్తుంది. ఇక్కడున్న ప్రతి ఒక్కరూ అంత ప్రేమ అభిమానం కురిపిస్తుంటే అది ఆస్వాదించడానికి నేను వచ్చినందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. ఈ వేడుక ఇంత ఘనంగా జరగడానికి కారణమైన మీ అందరికీ నా అభినందనలు తెలియజేస్తున్నాను. కోవిడ్ సమయంలో ఎలాంటి సినిమాలు తీసి జనాలని రంజింపచేయాలనే ఒక మీమాంస ఇండస్ట్రీలో నెలకొంది. జనాలు ఓటీటీలో సినిమాలు చూడడం అలవాటు చేసుకున్న తర్వాత, పెద్ద సినిమాలకు, బిగ్ ఈవెంట్ సినిమాలి తప్పితే వాళ్ళని థియేటర్స్ కి రప్పించడం చాలా కష్టమనే అభిప్రాయం వ్యక్తమైనప్పుడు ఇండస్ట్రీకి ఐడెమ్ కష్టకాలం అనిపించింది. పెద్ద సినిమాలు ఆడినంత మాత్రాన అది ఇండస్ట్రీ కాదు, ఇక్కడ అన్ని సినిమాలు ఆడాలి, షూటింగ్ లు జరుపుకోవాలని, ఉపాధి కల్పించాలి, ప్రతి ఒక్కరూ కళకళలాడాలి, అప్పుడే పరిశ్రమ సజావుగా కొనసాగుతూ ఉంటుందనే నాలాంటి వాళ్లకు ఒక చిన్న బెరుకు వచ్చింది. అయితే అవన్నీ కూడా కరెక్ట్ కాదని ప్రేక్షకులు నిరూపించారు. దానికి ఉదాహరణగా ఈ సంవత్సరం ప్రశాంత్ వర్మ, తేజసజ్జా కలయికలో హనుమాన్ తో శుభారంభమైంది. అది ఆల్ ఇండియా సినిమాగా గొప్ప విజయం సాధించింది. చిన్న సినిమాలని పెద్ద సినిమాలుగా మార్చారు మన తెలుగు ప్రేక్షకులు. తర్వాత వచ్చిన కమిటీ కుర్రాళ్ళు, డిజె టిల్లు 3, ఆయ్, మత్తువదలరా 2 ఇలా వరుసగా సినిమాలో సూపర్ హిట్ అవుతూ వచ్చాయి. మొన్న దీపావళికి లక్కీ భాస్కర్, క, అమరన్ ఎంతో ఆదరణ పొందాయి. టీం లో ఉన్న ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేసుకుంటున్నాను. ఆల్ ది వెరీ బెస్ట్' అన్నారు.

# గుబురు గడ్డంతో బాలయ్య



కొన్నేళ్లుగా అపజయమెరుగకుండా వరుస భారీ విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, తన 109వ చిత్రం NBK 109' కోసం బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లితో చేతులు కలిపారు. కేవలం ప్రకటనతోనే ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. నందమూరి అభిమానులతో పాటు, తెలుగు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురు చూస్తున్న ఈ చిత్ర టైటిల్ టీజర్‌కి ముహూర్తం ఖరారైంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు విశేషంగా ఆకట్టుకొని, NBK109' పై అంచనాలను రెట్టింపు చేశాయి. పోస్టర్లు, రెండు భారీ యాక్షన్ గ్లింప్స్ లు అందరినీ కట్టిపడేశాయి. ముఖ్యంగా బాలకృష్ణను మునుపెన్నడూ చూడని కొత్త అవతారంలో దర్శకుడు బాబీ చూపిస్తున్న తీరుకి అందరూ ఫిదా అయ్యారు. టైటిల్‌తో పాటు, ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని విషయాలు తెలుసుకోవాలని అభిమానులు, సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, ఈ కార్తీక పూర్ణిమకి వారి నిరీక్షణకు తెరపడనుంది. తాజాగా టైటిల్ టీజర్ విడుదల తేదీని నిర్మాతలు ప్రకటించారు. కార్తీక పూర్ణిమ శుభ సందర్భంగా, నవంబర్ 15న 'NBK109' టైటిల్ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ ఆకట్టుకుంటోంది. విభిన్న దుస్తులు ధరించి, ప్రత్యేకంగా రూపొందించిన ఆయుధాలను చేతబట్టిన బాలకృష్ణ లుక్ ఎంతో శక్తివంతంగా ఉంది. నెత్తురంటిన గొడ్డలిని పట్టుకొని, పొడవాటి జుట్టు, గుబురు గడ్డంతో బాలకృష్ణ నిల్చొని ఉన్న రూపం మరో స్థాయిలో ఉంది. ఈ ఒక్క పోస్టర్ సినిమాపై అంచనాలను ఎన్నో రెట్లు పెంచేలా ఉంది.

# వాసు కోసం వరుణ్ మేకోవర్



మెగా హీరో వరుణ్ తేజ్ మట్కా సినిమాతో మరికొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. కరుణ కుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో వరుణ్ తేజ్ లుక్ కి మంచి స్పందన వచ్చింది. పీరియాడిక్ మూవీ అంటే లుక్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. వరుణ్ తేజ్ లుక్‌ని చూస్తే ఇదో మంచి పీరియాడిక్ మూవీ అనే ఫీలింగ్ కలుగుతుంది. నాలుగు విభిన్నమైన ఏజ్ గ్రూప్ లో వరుణ్ కనిపించబోతున్నాడు. అందుకు తగ్గట్లుగా వేసిన మేకోవర్ అద్భుతం అని చెప్పుకోవచ్చు. వరుణ్ లుక్ సినిమాపై అంచనాలు పెంచింది అనడంలో సందేహం లేదు. పాత సినిమాల్లో చిరంజీవి మాదిరిగా ఉన్నాడంటూ కొందరు కామెంట్స్ చేస్తే, తండ్రి నాగబాబు కెరీర్ ఆరంభంలో ఎలా ఉండేవాడో అలాగే మట్కాలో వరుణ్ ఉన్నాడు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి మట్కా వాసు మేకోవర్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయింది. మేకప్ గురించి ఇంతగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ సభ్యులు వరుణ్ తేజ్ ఎలా మట్కా వాసుగా మారాడు అనే విషయాన్ని చూపించడం కోసం మేకోవర్ వీడియోను షేర్ చేయడం జరిగింది. ఆ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నెట్టింట చక్కర్లు కొడుతోన్న ఆ వీడియో చూస్తే బాబోయ్ వరుణ్ చాలా కష్టపడ్డాడు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. హల్క్, డెడ్‌పూల్ డాన్స్ మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహీ కీలక పాత్రలో కనిపించబోతుంది. మీనాక్షి చౌదరి ఇటీవల లక్కీ భాస్కర్ సినిమాతో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. కనుక ఈ సినిమా మరో విజయాన్ని ఆమెకు కట్టబెట్టే అవకాశాలు ఉన్నాయి. వరుణ్ తేజ్ లుక్ తో పాటు మీనాక్షి చౌదరి లుక్ కి మంచి స్పందన దక్కింది. మొత్తానికి పీరియాడిక్ డ్రామాకు అత్యంత కీలకమైన మేకప్ విషయంలో మట్కా టీం సక్సెస్ అయ్యారు. సెట్స్, పాటల విషయంలోనూ ఇప్పటికే మంచి స్పందన దక్కింది. గత కొంత కాలంగా వరుణ్ తేజ్ నటిస్తున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేక పోతున్నాయి. అందుకే కాస్త ఎక్కువ సమయం తీసుకుని, అదనపు శ్రద్ధ పెట్టి ఈ సినిమాను వరుణ్ చేయడం జరిగింది.



# పూజా కార్యక్రమాలతో జిపిఎల్ ప్రారంభం

అల్లు ఆర్ట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రొడక్షన్స్ నెంబర్ 1 గా తెరకెక్కుతున్న చిత్రం జి.పి.ఎల్. అల్లు లత ప్రేసెన్స్ తో అల్లు సాయి లక్ష్మణ్ నిర్మాతగా రావు జి.ఎం నాయుడు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రం పూజా కార్యక్రమాలు హైదరాబాద్ లో జరిగాయి.


పవన్ శంకర్, యాని, తనికెళ్ళ భరణి, హెబ్బ పటేల్, బ్రహ్మాజీ, నాగ మహేష్ , నవీన్ తదితరులు ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. లవ్ ఇన్వెస్టిగేషన్ సస్పెన్స్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమా హైదరాబాద్ మరియు వైజాగ్, కోడై కెనాల్ లో జరగనుంది. నవంబర్ 14 నుండి మొదటి షెడ్యూల్ ప్రారంభం కానుంది.

డైరెక్టర్ రావు జి.ఎం.నాయుడు మాట్లాడుతూ...

పవన్ కళ్యాణ్ అభిమానిగా నేను ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాను. జి.పి.ఎల్ (గాడ్స్ ప్రీమియర్ లీగ్) టైటిల్ ఈ కథకు సరిగ్గా సరిపోతుంది... మనం ఏదైనా పైన ఉన్న భగవంతుడి ఆదేశాల మేరకు నడుస్తాము అనే పాయింట్ తో ఈ సినిమా కథాంశం ఉండబోతోందని తెలిపారు.


# "డ్రింకర్ సాయి" మూవీ టీజర్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. "డ్రింకర్ సాయి" సినిమా టీజర్ రిలీజ్ అనౌన్స్ మెంట్ చేశారు మేకర్స్. ఈ మూవీ టీజర్ ను ఈ నెల 15న సాయంత్రం 4.05 నిమిషాలకు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. రీసెంట్ గా స్టార్ డైరెక్టర్ మారుతి లాంఛ్ చేసిన "డ్రింకర్ సాయి" సినిమా ఫస్ట్ లుక్, టైటిల్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది.



# సీరత్‌కపూర్ క్యూట్ గ్లామర్

సీరత్ కపూర్.. అమ్మడు ఇండస్ట్రీలోకి వచ్చి చాలా కాలమైంది కానీ ఇంకా సరైన రీతిలో కెరీర్ ను సెట్ చేసుకోలేదు. అయితే గ్యాప్ లేకుండా రెగ్యులర్ గా ఏదో ఒక సినిమాలో కనిపించే ప్రయత్నం చేస్తోంది. అలాగే సోషల్ మీడియాలో కూడా అమ్మడు గ్లామర్ ప్రజెంటేషన్ తో నెటిజన్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. ఇక రీసెంట్ గా మరోసారి తన సొగసుతో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫోటోలో ఆమె స్ట్రిప్డ్ టాప్ మరియు డెనిమ్ ఓవర్‌ఆల్‌తో కూల్ లుక్‌లో కనిపించింది. "చుట్టూ చూడండి, ఎల్లప్పుడూ మార్గదర్శక సంకేతం ఉంటుంది!" అనే క్యాప్షన్ తో పోస్ట్ చేసిన ఈ ఫోటోలో సీరత్ క్యూట్ స్మైల్ తో అభిమానులను ఆకట్టుకుంది. ఈ ఫోటోలో ఆమెను చూసి, నెటిజన్లు ఫ్యాషన్ సెన్స్ మరియు చార్మ్‌కు ఫిక్స్డిదా అవుతున్నారు. సీరత్ కపూర్ తన సినీ కెరీర్‌ను 2014లో వచ్చిన రన్ రాజా రన్ చిత్రంతో ప్రారంభించింది. మొదటి చిత్రమే అయినా ఆమె నటనలో చూపిన నైపుణ్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ సినిమా ద్వారా యూత్ హృదయాలను గెలుచుకున్న సీరత్, గ్లామర్ తో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. తరువాత ఆమె టైగర్, కృష్ణ అండ్ హిజ్ లీలా, మా వినతా వంటి సినిమాల్లో తన ప్రతిభను ప్రదర్శించింది. ఇటీవల ఆమె భామాకలాపం 2, మనమే వంటి సినిమాల్లో నటించి, తన యాక్టింగ్ స్కిల్స్‌ను మరింత మెరుగుపర్చుకుంది. సీరత్ కపూర్ కి కెరీర్‌లో పెద్ద హిట్ లభించకపోయినప్పటికీ, ఆమె తన గ్లామర్ మరియు ప్రదర్శనతో అభిమానులను ఆకర్షించడంలో విజయవంతం అవుతోంది. ముఖ్యంగా సోషల్ మీడియా ద్వారా ఫ్యాన్స్‌కు నిత్యం టచ్‌లో ఉండే సీరత్, తరచుగా ఫోటోషూట్ల ద్వారా తన గ్లామర్ ప్రెజెన్స్‌ను ఫ్యాన్స్‌తో పంచుకుంటోంది.





# నవంబర్ 23 ది రానా దగ్గుబాటి షో

స్పిరిట్ మీడియా బ్యానర్‌పై రానా దగ్గుబాటి నిర్మించి, క్రియేట్ చేసి, హోస్ట్ చేస్తున్న ఈ సరికొత్త అన్‌స్క్రిప్టెడ్ ఒరిజినల్ సిరీస్, ఎనిమిది ఎపిసోడ్ల కార్యక్రమంలో ప్రముఖ సెలబ్రిటీలు పాల్గొని, రానాతో అన్ ఫిల్టర్డ్ సంభాషణలు, ఎక్సయిటింగ్ యాక్టివిటీస్ లో పాల్గొంటారు. ఈ షోలో దుల్కర్ సల్మాన్, నాగచైతన్య అక్కినేని, సిద్ధూ జొన్నలగడ్డ, శ్రీలీల, నాని, ఎస్.ఎస్.రాజమౌళి, రామ్ గోపాల్ వర్మ వంటి ప్రముఖులు పాల్గొంటారు. నవంబర్ 23 నుంఛి ప్రైమ్ వీడియోలో ప్రత్యేకంగా 240 దేశాలు, ప్రాదేశిక ప్రాంతాల్లో ప్రసారం కానున్న ఈ షోలో ప్రతి శనివారం ఒక కొత్త ఎపిసోడ్ విడుదల అవుతుంది. భారతదేశంలో అత్యంత ఇష్టపడే ఎంటర్ టైన్మెంట్ డెస్టినేషన్ ప్రైమ్ వీడియో తన మొదటి టాక్ షో – ది రానా దగ్గుబాటి షో – నవంబర్ 23 నుండి ప్రారంభమవుతుందని ప్రకటించింది. రానా దగ్గుబాటి స్వయంగా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తూ హోస్ట్ చేస్తున్న ఈ ఎనిమిది ఎపిసోడ్ సిరీస్‌లో ప్రముఖ సెలబ్రిటీలు పాల్గొంటారు. దుల్కర్ సల్మాన్, నాగచైతన్య,నానీ, సిద్ధూ జొన్నలగడ్డ, శ్రీలీల, ఎస్.ఎస్.రాజమౌళి, రామ్ గోపాల్ వర్మ వంటి అనేక మంది ప్రత్యేక అతిథులు ఇందులో ఉంటారు. సన్నిహిత సంభాషణలు, సరదా చలోక్తులతో సాగే ఈ సిరీస్ ద్వారా వారు తెలియని కోణాలను రానా ఆవిష్కరిస్తారు. భారతదేశం సహా ప్రపంచవ్యాప్తంగా 240 దేశాలు, ప్రాదేశిక ప్రాంతాల్లో నవంబర్ 23 నుంచి ది రానా దగ్గుబాటి షో ప్రైమ్ వీడియోలో ప్రత్యేకంగా విడుదల కానుంది. ప్రతీ శనివారం కొత్త ఎపిసోడ్ ఆస్వాదించవచ్చు.

ఈ షో హోస్ట్, క్రియేటర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రానా దగ్గుబాటి మాట్లాడుతూ, "నచ్చిన సెలబ్రిటీల గురించి తెలుసుకునేందుకు చాలా కాలంగా టాక్ షోస్ అలరిస్తున్నాయి. కాని, మేము ఆ స్క్రిప్ట్ తిరగరాస్తున్నాం. ఆ స్టార్స్ నిజజీవితానికి సంబంధించిన విషయాలు తెలుసుకునేందుకు మా షో ఒక బ్యాక్ స్టే పాస్‌లాంటిది. వీరిలో చాలా మంది నా స్నేహితులు, కలీగ్స్ ఉన్నారు. ఆ సంతోషాలు, సరదాలు, మీ ఫ్రెండ్స్‌కు టెక్స్టింగ్ చేసే క్షణాలకు సిద్ధమైపోండి, ఎందుకంటే ఇది నిజం, దగ్గర నుంచి చూసే అవకాశం" అన్నారు.


**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733